క్లుప్తంగా

ఎల్లమ్మ తల్లీ.. చల్లంగ దీవించమ్మా



కర్నూలు (న్యూటౌన్): కర్నూలు మండలం వెంకాయపల్లెలో వెలసిన ఎల్లమ్మతల్లి దేవస్థానానికి మంగళవారం జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 5 గంటలకు పూజారులు అమ్మ వారికి అభిషేకం, పంచామృతాభిషేకం, సుగంధద్రవ్యాల అభిషేకం, కుంకుమార్చన నిర్వహించి పూలతో అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఎల్లమ్మతల్లీ.. చల్లంగ దీవించమ్మా అంటూ మొక్కులు తీర్చుకున్నారు. నూతన వధూవరులు ఎల్లమ్మతల్లి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు.

'సుంకేసుల'లో 1.068 టీఎంసీల నిల్వ

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్‌లో 1.068 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు మంగళవారం డ్యామ్ అధికారులు తెలిపారు. కేసీ కాల్వకు 331 క్యూసెక్కులు విడుదల చేశారు. ఇన్ ఫ్లో నిలిచిపోయిందని, దిగువకు నీటి విడుదల నిలిపేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

వైభవంగా శ్రీవీరభద్రస్వామి జయంతోత్సవం



శ్రీవీరభద్రస్వామి చిత్రపటాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం

కోడుమూరు రూరల్: శ్రీవీరభద్రస్వామి జయంతి ఉత్సవాలను మంగళవారం వీరశైవ లింగాయతీ దైవచార సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని శ్రీమల్లేశ్వరస్వామి ఆలయం నుంచి మహిళలు కలశాలతో మేళతాళాల మధ్య కోటవీధిలోని వీరభద్ర స్వామి ఆలయానికి ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయతి బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి, ఆలయ కమిటీ సభ్యులు ఎస్‌జీ శంకర్‌బాబు, శివప్రసాద్, సర్వేశ్వరయ్య, వీరప్ప, విజయ్, రామప్ప, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

గడివేముల: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డు పొందిన ఉపాధ్యాయురాలిని మంగళవారం మండల పరిధిలోని గడిగరేవుల జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. సోషల్ స్కూల్ అసిస్టెంట్ దస్తగిరిమ్మ రాష్ట్రస్థాయి అవార్డు వచ్చింది. ఆమెకు జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు బాలచెన్ని, గొదా ప్రసాద్, ఉపాధ్యాయులు నగిరి శ్రీనివాసులు,కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమికోన్నత పాఠశాల తనిఖీ

సి.బెళగల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని ఈఓఆర్డీ సందీప్ అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని కె.సింగవరం ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించే తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసి రుచి చూశారు. విద్యార్థులకు మెనూను అనుసరించి నాణ్యమైన పౌష్టికాహారంను తప్పకుండ అందించాలని సూచించారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ఓర్వకల్లు: మండలంలోని గుడుంబాయి తండాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో ప్లేట్లు పంపిణీ చేసినట్లు మంగళవారం పాఠశాల హెచ్‌ఎం వెంకటరమణ తెలిపారు. పాఠశాల విద్యార్థుల సౌలభ్యం కోసం ఉపాధ్యాయులు అడిగిన తక్షణమే కర్నూలులోని అమీలియో ఆసుపత్రి అధినేత డాక్టర్ లక్ష్మీప్రసాద్ స్పందించి 35 భోజన ప్లేట్లను విరాళంగా అంజేశారు.

బాల వికాస కేంద్రం ప్రారంభం

ఓర్వకల్లు: మండల పరిధిలోని కన్నమడకల గ్రామంలో బాల వికాస కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో స్థానిక శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానంలో ఆచార్య మాతాజీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు, దేవాలయ అర్చకులు మార్కాపురి రాజేష్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ విద్యా గణపతి, సరస్వతీ మాత, శ్రీలక్ష్మీ సమేత చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలబాలికలకు విద్యతో పాటు, దేశభక్తి, దైవభక్తి, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. వాటితో పాటు, వేద మంత్రాలు, శ్లోకాలు పలికించారు. మాతాజీ మహేశ్వరీ ఉపాధ్యాయురాలు చదువు చెప్పడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మార్కాపురి శ్రీనివాసులు, గ్రామ కన్వీనర్ సుధాకరయ్య, సర్పంచ్ పెద్ద కాశీం, సమరసత ఫౌండేషన్ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనవాసరాజన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పాణ్యంలో కొలువుదీరిన ఏకదంతుడు.



గోనవరంలో పూజలందుకుంటున్న వినాయకుడు



గడివేముల బీసీ కాలనీలో...





బస్తిపాడులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం, సంగాలలో పూజలందుకుంటున్న గణపయ్య

కొలువుదీరిన గణనాథులు



వినాయకునికి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి.



కోడుమూరులోని శివాలయంలో కొలువుదీరిన వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పోలకల్‌లో వినాయకుడిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కల్లూరు: వినాయక చవితి సందర్భంగా కల్లూరు అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో వాడవాడలో భక్తులు వినాయక విగ్రహాలు కొలువుదిరాయి. భక్తులు ఆయా కాలనీలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. కల్లూరు అర్బన్ వార్డులో వివిధ మండపాలలో కొలువుదీరిన గణనాథులను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మేయర్ బీవై రామయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోడుమూరు రూరల్ : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వాడవాడలా కొలువుదీరారు. మండల కేంద్రం కోడుమూరుతోపాటు గ్రామాల్లో కొలువైన గణపయ్య విగ్రహాలను మంగళవారం భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. కోడుమూరులో 2నుంచి 6అడుగులలోపు వినాయక విగ్రహాలను 150 పైగా కొలువుదీర్చారు. పట్టణంలోని వినాయక మండపాల వద్ద నిర్వాహకులు పెద్ద ఎత్తున ప్రజలకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

వినాయక చవితి ఉత్సవాలను ప్రజలంతా ప్రశాంతంగా జరుపుకోవాలని కోడుమూరు ఎస్‌ఐ శ్రీనివాసులు సూచించారు. పట్టణంలోని మండపాల్లో కొలువుదీర్చిన వినాయక విగ్రహాలను మంగళవారం ఎస్‌ఐ శ్రీనివాసులు సందర్శించి నిర్వాహకులకు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో విగ్రహాల నిర్వాహకులు వరుస క్రమం పాటించాలని సూచించారు.

సి.బెళగల్: మండల కేంద్రం సి.బెళగల్‌తోపాటు గ్రామాల్లో గణనాథుడు కొలువుదీరారు. ఆయా మండపాల్లో కొలువదీరిన గణనాథులను మంగళవారం భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలకల్ ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని సోమవారం ఎంపీపీ బొంతల మునెప్ప, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ దర్శించుకుని పూజలు చేశారు. మండల వ్యాప్తంగా అధికారికంగా 86 విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు ఎస్‌ఐ పీరయ్య తెలిపారు.

నేడు నిమజ్జనం : మండంలో ప్రతిష్ఠించుకున్న వినాయక విగ్రహాలను బుధవారం నిమజ్జనం చేయటం జరుగుతుందని వినాయక ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌లు ఉత్సవ నిర్వాహకులకు సూచలనులు చేశారు. ముఖ్యంగా విగ్రహాలను మధ్యాహ్నం 3 గంటల నుంచే నిమజ్జనానికి తరలించాలని సూచించారు. వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ పీరయ్య హెచ్చరించారు.

గూడూరు: పట్టణంలో వాడవాడలా బొజ్జ గణపయ్యలు కొలువు తీరారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని 50 ప్రాంతాల్లో కొలువైన గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంజీవయ్యనగర్‌లోని చెన్నకేశవస్వామి ఆలయం దగ్గర ఏర్పాటు చేసిన అన్న దాన శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ జెట్పీటీసీ సబ్యుడు ఎల్. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. గణేషుడి ప్రతిమలను బుధవారం సుంకేసుల సమీపాన కేసీకాల్వలో నిమజ్జనం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

పాణ్యం: వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురష్కరించుకుని మండల కేంద్రం పాణ్యంతో పాటు గ్రామాల్లో గణనాథులు కొలువుదీరారు. ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన గణపయ్యలను మంగళవారం భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. స్వామి వారికి ఇష్టమైన వెలగకాయలు, ఉండ్రాల్లు తదితర పిండి వంటలు నైవేద్యంగా సమర్పించారు. అలాగే స్వామివారి చేతుల్లోని భారీ లడ్డులను నిమజ్జనం రోజున వేలం వేయనున్నారు.

గడివేముల: మండల కేంద్రం గడివేములతోపాటు గ్రామాల్లో వినాయక చవితి పర్వదినాన్ని పురుస్కరించుకుని గణనాథులు కొలువుదీరారు. ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు భక్తుల ప్రత్యేక పూజలు చేశారు. పసుపు గణపతికి పూజలు చేసిన అనంతరం మూల,ఉత్సవ వినాయక విగ్రహాలకు పంచామృత అభిషేకం,విశేష ద్రవ్యాభిషేకంతో పాటు అష్టోత్తర శతనామార్చన,గణపతిహోమం పూజలను వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సచివాలయాలతో పల్లెల సమగ్రాభివృద్ధి

- అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



సి.బెళగల్ మండలం పోలకల్‌లో ఆర్బీకేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

సి.బెళగల్: సచివాలయాల ఏర్పాటుతో గ్రామాలు సమగ్రాభివృద్ధి చెందుతున్నాయని, నూతన ప్రభుత్వ కార్యాలయాలతో పల్లెలకు పట్టణ శోభ వచ్చిందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. పార్టీలు, కలమతాలు, వర్గాలు, ప్రాంతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం - 2, రూ.21.80 లక్షలతో నిర్మించిన ఆర్బీకే - 3 నూతన భవనాలను మంగళవారం ఎంపీపీ బొంతల మునెప్ప, జెడ్పీటీసీ సభ్యుడు గిరిజోనుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, సచివాలయాలు, ఉద్యోగులు, వలంటీర్ల ఏర్పాటుతో పేదలకు సర్కార్ సేవలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు నేరుగా అందుతున్నాయన్నారు. సచివాలయాలతో ఎలాంటి దళారీ వ్యవస్థలు లేకుండా పేదలకు సంక్షేమ పథకాలు అందుతుండటం చూసి ఓర్వలేని ప్రతిపక్ష టీడీపీ, జన సేన నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు మభ్యపెట్టే టీడీపీ నాయకుల మాటలు నమ్మొద్దని, ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని కోరారు. అదివిధంగా రైతులకు వ్యవసాయ సంక్షేమ పథకాలు ఆర్బీకేలతో చేరువ అయ్యాయని, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూంచారు. డీఏబీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలు ఫ్యాక్షన్ వదిలి ప్రభుత్వ సహకారంతో కుటుంబాలను ఆర్థిక అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. రైతులకు అండగా ఉంటున్న వైఎస్సార్‌సీపీకు మద్దతు తెలపాలని కోరారు. అనంతరం సచివాలయ ఆవరణంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సందీప్, ఏఓ మల్లేష్‌కుమార్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిన్న కొండయ్య, వైకేపీ ఏపీఎం వెంకటస్వామి, ఏఈఓ సిద్దు, ఏపీఓ లక్ష్మన్న, పంచాయతీ కార్యదర్శులు సునీల్ రాణి, రఫీ, వీఆర్వో రఫి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ విద్యుత్ కనెక్షన్లు తొలగింపు

సాక్షి ఎఫెక్ట్



అక్రమ విద్యుత కనెక్షన్‌లను తొలగించిన దృశ్యం

కర్నూలు (న్యూటౌన్): కర్నూలు మండలంలోని బీ తాండ్రపాడు పరిధిలోని హంద్రీ నీవా సుజల స్రవంతి కాల్వ పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కొందరు అక్రమంగా ఏర్పాటు చేసుకున్న విద్యుత్ కనెక్షన్లను అధికారులు తొలగించారు. ఈ నెల 18వ తేదీన 'సాక్షి' దినపత్రికలో ప్రచురించిన 'యథేచ్ఛగా అక్రమ విద్యుత్ కనెక్షన్లు' కథనానికి అధికారులు స్పందించారు. కర్నూలు రూరల్ ఏఈ ఆంజనేయ శాస్త్రి, ఓర్వకల్లు ఏఈ ప్రసాద్‌రెడ్డితో పాటు విజిలెన్స్ అధికారులు అక్రమ కనెక్షన్‌లను తొలగించారు. అక్రమ విద్యుత్ కనెక్షన్లు పెట్టుకుని విద్యుత్‌ను వినియోగిస్తే చట్ట పరంగా కేసులు నమోదు చేస్తామని, ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈ సంరద్భంగా వారు హెచ్చరించారు.

ఆరోగ్య సురక్ష సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కోడుమూరు రూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం కోడుమూరులో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను ఎంపీడీఓ పరిశీలించి ఏఎన్‌ఎంలు, వలంటరీలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి ఇంటిని, కుటుంబాన్ని ఆరోగ్యపరంగా సురక్షితంగా ఉంచడమే జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశమన్నారు. ఏఎన్‌ఎంలు, వలంటరీలు సర్వే నిర్వహించి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ నరసప్ప, వైద్య సిబ్బంది కమాల్ సాహెబ్, సుమలత, సుబ్బలక్ష్మమ్మ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, వలంటరీలు పాల్గొన్నారు.

గడివేముల: ప్రజల ఆరోగ్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వారి ఆరోగ్య సంరక్షణకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తుందని డాక్టర్ మొల్లా జబీన్ అన్నారు. మంగళవారం గడివేముల పీహెచ్‌సీ పరిధిలోని కొరటమద్ది గ్రామంలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని డాక్టర్ పరిశీలించారు. జబీన్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది, వలంటీర్లు 15 రోజుల పాటు సర్వే చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారన్నారు. ముఖ్యంగా బీపీ, మధుమేహం,రక్తహీనత,మూత్రం,మలేరియా,డెంగీ తదితర పరీక్షలు నిర్వహిస్తారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రత్యేక వైద్యనిపుణులచే ఈనెల 30వ తేదీన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి బాధితలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయాలి

కల్లూరు: కేంద్రం ఇప్పటికైనా స్పందించి ఎస్సీ వర్గీరణ చేయాలని ఎంఆర్‌పీఎస్ కల్లూరు మండల ఇన్‌చార్జ్ కె సూరి మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం కల్లూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో ఎన్‌డీఏ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీనిచ్చి మోసం చేసిందన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.







ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మంగళవారం ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌లో సీఎంకు ఎమ్మెల్యే సుధాకర్, 'కుడా' చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మురళీ కృష్ణ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాం

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుబానికీ లబ్ధి
- అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు
- ఎమెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



గోనవరంలో మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

పాణ్యం: ఎన్నిలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అనతి కాలంలోనే నెరవేర్చడంతోపాటు ప్రజాభివృద్ధి, సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని, పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు వర్తింపజేసి పేదల ఆర్థికాభివృద్ధికి సీఎం చేయూతనిస్తున్నారన్నారు. మండల పరిధిలోని గోరవరం గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే కాటసాని 'గడపగడపకు-మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, అధికారులతో కలిసి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అదేవిధంగా ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019లో అధికారంలోకి వచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఎక్కడ కూడా ఒక్క పైసా అవినీతి లేకుండా ప్రజలకు వలవటరీ వ్యవస్థతో ఫలాలు అందిస్తున్నట్లు చెప్పారు. గోనవరం గ్రామాభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. దళిత, బీసీ కాలనీలో అదనంగా అంతర్గత రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. అలాగే ఎస్సీ కాలనీ ఎస్సార్బీసీ కాల్వలో నీరు అధికంగా వచ్చినప్పుడు రోడ్డుపై ప్రవహించకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ప్రజల సమస్యలపై సకాలంలో స్పందించండి

ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా సకాలంలో అధికారుల స్పందించాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సూచించారు. ప్రజలు సచివాలయాల్లో ఇచ్చిన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు సద్దల సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఉసేన్‌బీ, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, ఉప్పు భాస్కర్, సర్పంచ్ లంకె రాజమ్మ, మాజీ సర్పంచ్ విజయభాస్కర్, సురేష్‌రెడ్డి, కేడీసీసీ పాణ్యం సొసైటీ ప్రెసిడెంట్ గడ్డం పెదరామసుబ్బారెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కరుణాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు జాకీర్‌ఉసేన్, ప్రకాశం, మాలి ఉసేన్, తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి, ఎంపీడీఓ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

కోలుకోలేక యువకుడు మృతి

ఓర్వకల్లు: వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనస్థాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, ఆసుపత్రిలో చికిత్సపొందుతూ కోలుకోలేక మంగళవారం మృతి చెందిన సంఘటన మండలంలోని హుసేనాపురం గ్రామంలో చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హుసేనాపురం గ్రామానికి చెందిన వడ్డే వెంకటేశ్వర్లు కుమారుడు వడ్డే గోపాల్(23) వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారు. ఈ క్రమంలో పంట ఖర్చుల నిమిత్తం తెచ్చిన అప్పులను తీర్చలేక తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. దీంతో సోమవారం నన్నూరు సమీపంలోని వెంచర్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా కోలుకోలేక మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృత దేహానికి పోస్టు మార్టం నిర్వహించినట్లు ఎస్‌ఐ రాజారెడ్డి తెలిపారు.

నేటి నుంచి మొబైల్ ఆధార్ క్యాంపులు

కోడుమూరు రూరల్ : ఈనెల 20వ తేదీ బుధవారం నుంచి 23వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు మండలంలోని గ్రామ సచివాలయాల్లో మొబైల్ ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. 20వతేదీ పులకుర్తి-1, కోడుమూరు-2, లద్దగిరి-1, ప్యాలకుర్తి-1 గ్రామ సచివాలయాల్లో, 21న కల్లపరి, కోడుమూరు-3, లద్దగిరి-2, అమడగుంట్ల, 22న వర్కూరు-1, కోడుమూరు-5, వెంకటగిరి, అనుగొండ, 23వ తేదీ వర్కూరు-2, ముడుమలగుర్తి, గోరంట్ల-1, ఎర్రదొడ్డి గ్రామ సచివాలయాల్లో ఆధార్ మొబైల్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆయా తేదీల్లో గ్రామ సచివాలయాలను సందర్శించి ఆధార్ సేవలను పొందాలని ఎంపీడీఓ సూచించారు.

కాల్వలో పడి ఐదు గొర్రెలు మృతి

కోడుమూరు రూరల్ : మండలంలోని కొత్తపల్లె గ్రామంలో గొర్రెల మందను కాల్వ దాటిస్తుండగా జరిగిన ప్రమాదంలో ఒకదానిపై ఒకటిపడి ఐదు గొర్రెలు మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కొత్తపల్లెకు చెందిన బాపన్న, మధుసూదన్, అయ్యస్వామి తమ గొర్రెలను సోమవారం యథావిధిగా మేపేందుకు తీసుకెళ్లారు. అక్కడ గొర్రెల మందకు నీళ్ల తాపడంతో పాటు, జీడీపీ కాల్వను దాటించేందుకు సిద్ధమయ్యారు. అయితే గొర్రెలన్ని ఒక్కసారిగా కాల్వలోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఒకదానిపై ఒకటి పడిపోయాయి. దీంతో ఊపిరాడక ఐదు గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందగా, మరికొన్ని గొర్రెలను కాపరులు రక్షించుకున్నారు. కాగా గొర్రెల మృతితో సుమారు రూ.70వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

సి.బెళగల్: మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను మంగళవారం తహసీల్దార్ శేషఫణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన పలుకుదొడ్డి, సంగాల, తిమ్మందొడ్డి, గుండ్రేవుల, కొండాపురం, కొత్తకోట, ముడుమాల గ్రామాలలో పర్యటించారు. గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడున్న సమస్యలను నమోదు చేసుకున్నారు. అదేవిధంగా గతంలో ఉన్న పోలింగ్ కేంద్రాల కొతలు, ఏర్పాట్లను వారు తనిఖీ చేసి, మార్పులను నమోదు చేసుకున్నారు.

మూలపెద్దమ్మకు వెండి గొలుసులు బహూకరణ

గడివేముల: గడివేములలో వెలసిన మూలపెద్దమ్మకు మంగళవారం భక్తులు వెండి గొలుసును బహూకరించారు. జూపాడుబంగ్లా, పారుమంచాల గ్రామానికి చెందిన మందడి సత్యనారాయణ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఉపేంద్ర రెడ్డి, కుటుంబ సభ్యులు కిలో వెండితో తయారు చేయించిన గొలుసులను చైర్మన్ చిన్నన్నకు అందజేశారు. దాతల కుటుం బసభ్యులను ఆలయ సిబ్బంది, ధర్మకర్తలు శేశాలు సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు పల్లవి, నాగమణి, ప్రణీత, శేశిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.